# APPSC GROUP - II - PAPER - II

MAX. MARKS: 150
TIME: 2.30 HOURS

## ఆంధ్రుల చరిత్ర

**1.** ఏ శాతవాహన రాజు కాలంలో శాతవాహనులు భారత సామ్రాజ్య నేతలుగా ఎదిగారు?
1) హాలుడు 2) శాతకర్ణి-I
3) పులోమావి-I 4) పులోమావి-II

**2.** నాగానిక ఎవరి కాలంలో నానాఘాట్ శాసనాన్ని వేయించింది?
1) శాంతిసిరి 2) వేదసిరి
3) శాతకర్ణి-I 4) శాతకర్ణి-II

**3.** శాతవాహనుల కాలంలో శాశ్వత సైన్య నిలయం?
1) కటకం 2) స్కంధావారం
3) గుల్మిక 4) ఆహార

**4.** శక, శాతవాహన రాజుల మధ్య సంఘర్షణ రెండో శాతకర్ణి కాలం నుంచి ప్రారంభమైంది. ఈ సమాచారం అందిస్తున్న గ్రంథమేది?
1) టాలమి - జాగ్రఫి 2) ప్లీని - ది నేచురల్ హిస్టరీ
3) పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ 4) గాథాసప్తశతి

**5.** శాతవాహనుల కాలంనాటి నిగమసభల గురించి వివరిస్తున్న శాసనం?
1) మ్యాకదోని శాసనం 2) అల్లూరు శాసనం
3) నాగార్జునకొండ శాసనం 4) భట్టిప్రోలు శాసనం

**6.** మత్స్య పురాణంలో 'మల్లకర్ణి'గా ఏ శాతవాహన రాజును పేర్కొన్నారు?
1) యజ్ఞశ్రీ శాతకర్ణి 2) శాతకర్ణి-I
3) శాతకర్ణి-II 4) పులోమావి-I

**7.** కిందివాటిలో శాతవాహనుల కాలంనాటి ప్రధాన ఎగుమతి కానిది?
1) దంతపు సామాన్లు 2) పట్టువస్త్రాలు
3) సుగంధ ద్రవ్యాలు 4) బంగారం

**8.** శాతవాహన రాజుల శాసనాల్లో ఆంధ్రదేశంలో మొదట కనిపించిన శాసనం ఏది?
1) వాశిష్టిపుత్ర పులోమావి 2) శాతకర్ణి-I
3) పులోమావి-III 4) గౌతమీపుత్ర శాతకర్ణి

**9.** ఆంధ్రుల పతనంతో ఆగిపోయిందిగా పేర్కొంటున్న పురాణం-
1) యుగపురాణం 2) విష్ణుపురాణం
3) భవిష్యత్ పురాణం 4) మత్స్యపురాణం

**10.** మోటుపల్లి రేవు గురించి వివరిస్తున్న యజ్ఞశ్రీ శాతకర్ణి కాలంనాటి శాసనం ఎక్కడ దొరికింది?
1) సయాం 2) చినగంజాం
3) మోటుపల్లి 4) జగ్గయ్యపేట

**11.** కిందివాటిలో సరైన జతకానిది.
1) పల్నాడు - వజ్రాలు
2) వినుకొండ - లోహ పరిశ్రమ
3) గూడూరు - సన్ననేత వస్త్రాలు
4) గుంటుపల్లి - లోహ పరిశ్రమ

**12.** శాతవాహనుడనే రాజు ఉండేవాడని తెలిపే 'దీపకర్ణి కథ' ఏ పుస్తకంలోది?
1) కథాసరిత్సాగరం 2) మత్స్యపురాణం
3) బృహత్కథ 4) సేతుబంధు

**13.** విక్రమాదిత్యుడు అనే బిరుదు పొందిన శాతవాహన రాజు?
1) శ్రీముఖుడు 2) కన్హా
3) హాలుడు 4) కుంతల శాతకర్ణి

**14.** గ్రీకు భౌగోళిక శాస్త్రవేత్త టాలమీకి సమకాలీనుడైన శాతవాహన రాజు?
1) పులోమావి - I 2) శాతకర్ణి - II
3) పులోమావి - II 4) యజ్ఞశ్రీ శాతకర్ణి

**15.** కిందివాటిలో సరైన జత కానిది.
1) అర్ధపణకేతు - ఆదాయాన్ని లెక్కించే ఉద్యోగి
2) చర్మని - పడుపుకత్తెలు
3) కాపాకార - ఇత్తడి పనివారు 4) వెజ - వర్తకులు

**16.** ప్రాకృత గద్య భాగంలో ఉన్న నాసిక్ శాసనం ఎవరి కాలానికి చెందింది?
1) రెండో పులోమావి 2) రెండో శాతకర్ణి
3) గౌతమీపుత్ర శాతకర్ణి 4) హాలుడు

**17.** రుషభదత్తుడు వేయించిన శాసనాల ద్వారా ఒక సువర్ణం ఎన్ని కర్షపణాలకు సమానం?
1) 25 2) 30 3) 35 4) 40

**18.** కరీంనగర్ జిల్లాలో కుర్క్యాల దగ్గర గుట్టపై జరిపే 'చక్రేశ్వరి' ఉత్సవం ఏ మతానికి చెందింది?
1) బౌద్ధ 2) వైష్ణవ 3) శైవ 4) జైన

**19.** జైనంలో తాంత్రిక విద్యను, యక్షిణీ ఆరాధనను ప్రవేశపెట్టింది?
1) శ్వేతాంబరులు 2) యాపనీయులు
3) దిగంబరులు 4) సింహనంది

**20.** ఇటీవల జరిపిన తవ్వకాల్లో పాలరాతితో మలిచిన ఉద్దేశిక స్తూపం ఎక్కడ దొరికింది?
1) గుంటుపల్లి 2) అమరావతి
3) శంకారం 4) నేలకొండపల్లి

**21.** 'సత్యసిద్ధిశాస్త్రం' ఏ మత శాఖకు చెందిన పవిత్ర గ్రంథం?
1) బహుశ్రుతీయ 2) చైత్యక
3) అంధకులు 4) సిద్ధార్థకులు

**22.** పుష్టిపుర, కునాళ యుద్ధాల్లో రెండో పులకేశి చేతిలో ఓడిపోయిందెవరు?
1) పితృభక్తులు 2) విష్ణుకుండినులు
3) రణదుర్జయులు 4) పల్లవులు

**23.** 'పల్లవ' అనే పదానికి తమిళంలో అర్థం?
1) రాజులు 2) దొంగలు
3) వీరులు 4) సైనికులు

**24.** శాలంకాయనుల్లో 'అనేక సమరావాప్త విజయాన' అనే బిరుదున్న రాజు?
1) విష్ణుగోపవర్మ 2) మొదటి నందివర్మ
3) విజయస్కందవర్మ 4) హస్తివర్మ

**25.** బర్మాలో బౌద్ధమత ప్రచారం కోసం శాలంకాయనులు పంపిన 'బుద్ధత్తుడు' ఏ ప్రాంతంవాడు?
1) వైశాలి 2) వేదిలి 3) సింహళం 4) కామరూప

**26.** 'మహాదండనాయక', 'మహాతలవర' అయిన భోపవాహన వర్మ ఏ రాజుల ఆస్థానంలో ఉన్నాడు?
1) ఆనందగోత్రికులు 2) బృహత్పలాయనులు
3) శాలంకాయనులు 4) ఇక్ష్వాకులు

**27.** పల్లవుల కాలంలో 'వసిట్టులు' అంటే ఎవరు?
1) గ్రామాధికారులు 2) సైనికులు
3) రథకారులు 4) పన్నులు వసూలు చేసేవారు

**28.** విష్ణుకుండిన రాజైన రెండో మాధవవర్మ కాలంలో అమరావతి స్తూపం అమరేశ్వరాలయంగా మారిందని పేర్కొన్న చైనా యాత్రికుడు?
1) పాహియాన్ 2) హ్యుయాన్‌త్సాంగ్
3) ఇత్సింగ్ 4) వాంగ్-హుయాన్-త్సి

**29.** కన్నకొడుక్కి మరణశిక్ష విధించిన విష్ణుకుండిన రాజెవరు?
1) ఇంద్రవర్మ-II 2) మాధవవర్మ-I
3) ఇంద్రవర్మ-I 4) మాధవవర్మ-III

**30.** 'కవి వృషభ' బిరుదాంకితుడైన భటవామనుడు ఎవరి ఆస్థాన కవి?
1) పల్లవులు 2) బృహత్పలాయనులు
3) వేంగిచాళుక్యులు 4) రాష్ట్రకూటులు

**31.** ఒక మాడకు (బంగారునాణెం) పదిరూకలు (వెండినాణెం) అని సూచిస్తున్న శాసనం?
1) బెజవాడ శాసనం 2) బాపట్ల దేవాలయ శాసనం
3) అద్దంకి శాసనం 4) కల్లమల్ల శాసనం

**32.** కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు తన రాజ్యాన్ని ఎన్ని నాయంకరాలుగా విభజించాడు?
1) 75 2) 76 3) 77 4) 78

**33.** కిందివాటిలో సరైన జతకానిది-
1) వీరభల్లట దేశికుడు - నాట్యశేఖరం
2) వేదాంత దేశికులు - యాదవాభ్యుదయం
3) భానుదత్తుడు - రసతరంగిణి
4) అమర చంద్రకవి - కాదంబరి

**34.** తెలుగులో తొలి కథా కావ్యాన్నే కాకుండా తొలిలక్షణ గ్రంథాన్ని, ధర్మశాస్త్రాన్ని రచించింది?
1) కేతన 2) మారన
3) పెదపాటి జగ్గనకవి 4) బయ్యన

**35.** ప్రతి ఘడియకు ఒకసారి గంట కొడుతూ, పగలు 30 ఘడియలు, రాత్రి 30 ఘడియలు సూచించే గడియారాన్ని ఏర్పాటు చేసుకున్న కాకతీయ రాజు?
1) గణపతిదేవుడు 2) రుద్రమ దేవి
3) రుద్రదేవుడు 4) ప్రతాపరుద్రుడు

**36.** ప్రోలయ నాయక విలాస శాసనం ప్రకారం రెడ్డిరాజుల కాలంలో భూమిశిస్తు-
1) 1/3వ వంతు 2) 1/4వ వంతు
3) 1/6వ వంతు 4) 1/5వ వంతు

**37.** ఏ వంశానికి చెందిన ప్రతి ఒక్కరూ విజయం సాధించిన తర్వాత 'రణము కుడుపు' అనే ఆచారాన్ని అనుసరించేవారు?
1) రేచర్లపద్మ నాయకులు 2) రెడ్డిరాజులు
3) కాపయ నాయకులు 4) కాకతీయులు

**38.** తన చివరి కాలంలో 700 టంకాలు శిస్తు చెల్లించిన మహాకవి ఎవరు?
1) పోతన 2) తిక్కన 3) శ్రీనాథుడు 4) నన్నయ

**39.** ఉత్తర సర్కారుల్లో ఫ్రెంచివారి ఆధిపత్యాన్ని సవాలు చేసిన చికాకోల్ ఫౌజుదారు?
1) మీర్ ఆలీఖాన్ 2) జాఫర్ ఆలీ
3) సర్దార్ ఆలీజంగ్ 4) సికిందర్ ఆలీ

**40.** సొంత నాణేలను ముద్రించుకునే హక్కులు పొందిన మొదటి యూరోపియన్లు
1) ఫ్రెంచివారు
2) బ్రిటిషర్లు 3) డేన్స్ 4) డచ్చివారు

41. గోదావరిపై ఆనకట్ట నిర్మాణంలో సర్ ఆర్థర్ కాటన్‌కు తోడ్పడిన వ్యక్తి?
1) కెప్టెన్ ఓర్ 2) వీణం వీరన్న
3) జోగి పంతులు 4) నరసి శెట్టి
42. 1857 తిరుగుబాటు కాలంలో రెసిడెన్సీపై దాడి జరిపి పట్టుబడి, పారిపోయిన తుర్రేబాజ్‌ఖాన్‌ను బ్రిటిషర్లు ఎక్కడ అరెస్టు చేశారు?
1) మంగళపల్లి 2) కాచిగూడ
3) బోయినపల్లి 4) తూప్రాన్
43. కిందివాటిలో నిజాం సంస్థానానికి సంబంధించిన తిరుగుబాట్లు, నాయకుల్లో సరికాని జత.
1) అదిలాబాద్ - రాంజిగోండ్
2) కోలాస్ - రంగారావు పట్వారి
3) అజంతా - రోహిల్లాలు
4) నిర్మల్ - రోహిల్లాలు
44. 'ది హిందూ' దినపత్రిక పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన 'రామచంద్ర విజయం' నవలా రచయిత
1) చిలకమర్తి లక్ష్మీనరసింహం
2) శ్రీపూండ్ల రామకృష్ణయ్య
3) ఆచంట సాంఖ్యాయనశర్మ
4) పాటిబండ్ల మాధవశర్మ
45. హైదరాబాద్‌లో తొలి గ్రంథాలయాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1898 2) 1900 3) 1901 4) 1902
46. 'ద్రవిడ మున్నేట్ర కజగం' పార్టీని ఎప్పుడు స్థాపించారు?
1) 1949 2) 1950 3) 1951 4) 1952
47. 'సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్' అనే సంస్థ ఏ పార్టీగా అవతరించింది?
1) జస్టిస్ పార్టీ 2) ద్రవిడ మున్నేట్ర కజగం
3) స్వరాజ్‌పార్టీ 4) ఏఐడీఎంకే
48. నాస్తికులపై దాడికి ఆయుధంగా 'నీటిలో యుద్ధం' అనే పుస్తకం రచించింది?
1) సరోజినీనాయుడు 2) పద్మజానాయుడు
3) లక్ష్మీబాయమ్మ 4) రంగనాయకమ్మ
49. 1929 నాటి ఆంధ్రమహాసభలో త్రిపురనేని రామస్వామి చౌదరికి 'కవిరాజు' అనే బిరుదునిచ్చారు. అది ఎక్కడ జరిగింది?
1) వరంగల్ 2) బాపట్ల 3) బెజవాడ 4) కాకినాడ
50. 1946-48 మధ్య పొట్టి శ్రీరాములు హరిజనులకు దేవాలయ ప్రవేశం కోసం మూడుసార్లు ఉపవాస దీక్ష చేశాడు. దీని ఫలితంగా హరిజనులు నెల్లూరులోని ఏ దేవాలయంలో ప్రవేశించే అర్హత పొందారు?
1) వేణుగోపాలస్వామి దేవాలయం
2) వీరభద్రస్వామి దేవాలయం
3) వెంకటేశ్వరస్వామి దేవాలయం
4) రాముడి ఆలయం
51. పెదనందిపాడు పన్ను వ్యతిరేక ఉద్యమానికి మద్దతునిచ్చి, చీరాల - పేరాల ఉద్యమానికి మద్దతివ్వలేకపోయిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్?
1) మాడపాటి హనుమంతరావు
2) టంగుటూరి ప్రకాశం పంతులు
3) కొండా వెంకటప్పయ్య
4) న్యాపతి సుబ్బారావు
52. ఎక్కడ జరిగిన సమావేశంలో ప్రజలు దుగ్గిరాల గోపాలకృష్ణయ్యకు 'ఆంధ్రరత్న' అనే బిరుదునిచ్చారు?
1) 1921 - బెజవాడ 2) 1921 - గుంటూరు
3) 1921 - బాపట్ల 4) 1921 - కాకినాడ
53. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా స్త్రీలు పాల్గొని, జైలుకు వెళ్లిన ఉద్యమం?
1) పెదనందిపాడు పన్ను వ్యతిరేక ఉద్యమం
2) వందేమాతరం ఉద్యమం
3) చీరాల - పేరాల ఉద్యమం
4) పల్నాడు పుల్లరి సత్యాగ్రహం
54. ఆచార్య ఎన్.జి. రంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నిసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు?
1) 2 2) 3 3) 4 4) 5
55. భారత కమ్యూనిస్టు పార్టీ గిరిజన సంఘం ఎప్పుడు ఏర్పడింది?
1) 1956 2) 1958 3) 1959 4) 1960
56. నిజాం హైదరాబాద్ రాజ్యంలోని జిల్లాల సంఖ్య?
1) 13 2) 14 3) 15 4) 16
57. ఆంధ్ర రాష్ట్ర సంపూర్ణ స్వరాజ్‌లీగ్ ప్రథమ కార్యదర్శి?
1) పట్టాభి సీతారామయ్య
2) ప్రతివాద భయంకరాచార్యులు
3) బులుసు సాంబమూర్తి 4) తెన్నేటి విశ్వనాథం
58. అఖిల భారత కిసాన్‌సభ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) పలాస 2) పర్లాకిమిడి
3) పాతపట్నం 4) హిర మండలం
59. మద్రాస్ పారిశ్రామిక సంఘం ఎప్పుడు ఏర్పాటైంది?
1) 1904 2) 1905 3) 1906 4) 1908
60. 'విశాలాంధ్ర' పదాన్ని తొలుత నిర్వచించింది?
1) వేమవరపు రామదాసు 2) కౌతా రామశాస్త్రి
3) రామస్వామిగుప్తా 4) దర్శి చెంచయ్య

61. తెలుగువారు ఆంధ్రలో కలవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌లో కలవలేకపోయిన ప్రాంతం?
1) పలాస 2) పర్లాకిమిడి
3) మందస 4) ఇచ్ఛాపురం
62. 'స్టాలిన్ గ్రాడ్'గా కమ్యూనిస్టులు పేర్కొనే ప్రాంతం?
1) బెజవాడ 2) విశాఖపట్నం
3) గుంటూరు 4) బాపట్ల
63. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎప్పుడు ఏర్పాటైంది?
1) 1960 2) 1961 3) 1963 4) 1964
64. గుంటూరులో 'వితంతు గృహాన్ని' ఏర్పాటుచేసి 39 వితంతు వివాహాలు జరిపించిన వ్యక్తి?
1) కందుకూరి వీరేశలింగం 2) ప్రొఫెసర్ కార్వే
3) ఉన్నవ లక్ష్మీనారాయణ 4) దేశిరాజు పెదబాపయ్య
65. తెలంగాణా ప్రజలు ఏ రోజును 'తెలంగాణా పరిరక్షక దినం'గా పాటించారు?
1) 1968 జూన్ 10 2) 1968 జులై 10
3) 1968 ఆగస్టు 10 4) 1968 ఏప్రిల్ 10
66. 'జై ఆంధ్ర ఉద్యమాని'కి నాయకత్వం వహించింది?
1) కాకాని సుబ్బారావు 2) బి.వి. సుబ్బారెడ్డి
3) కాకాని వెంకటరత్నం 4) కాకాని రామారావు
67. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను ఎప్పుడు రద్దు చేశారు?
1) 1973 నవంబరు 10 2) 1973 అక్టోబరు 10
3) 1973 డిసెంబరు 8 4) 1973 డిసెంబరు 10
68. 1983లో తెదేపా సాధించిన అసెంబ్లీ స్థానాలు?
1) 200 2) 201 3) 202 4) 203
69. ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా బర్తరఫ్ అయిన కాలంలో దేశ రాష్ట్రపతి ఎవరు?
1) జ్ఞానీ జైల్‌సింగ్ 2) కుముద్‌బెన్‌జోషి
3) రాంలాల్ 4) నీలం సంజీవరెడ్డి
70. 'జాయిన్ ఇండియా' ఉద్యమం ప్రారంభించినప్పుడు పి.వి.నరసింహారావు సరిహద్దు శిబిరాన్ని నిర్వహించిన ప్రాంతం?
1) అదిలాబాద్ 2) హైదరాబాద్
3) చంద్రపూర్ 4) నాగపూర్
71. ఏ సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక అసెంబ్లీ స్థానాలు సంపాదించింది?
1) 1983 2) 1984 3) 1989 4) 1994
72. 'ఆంధ్ర నాటక పితామహుడు' ధర్మవరం కృష్ణమాచార్యులు ఏ ప్రాంతానికి చెందినవారు?
1) రాజమండ్రి 2) బళ్లారి 3) తిరుపతి 4) బాపట్ల
73. 'ముసలమ్మ మరణం'ను కట్టమంచి రామలింగారెడ్డి ఎప్పుడు రచించారు?
1) 1900 2) 1905 3) 1909 4) 1919
74. 1922లో హైదరాబాద్ నగరానికి మురికికాల్వ పథకాన్ని సిద్ధం చేసేందుకు హైదరాబాద్ ప్రభుత్వం ఎవరి సహాయాన్ని పొందింది?
1) లార్డ్ సైడన్‌హాం 2) సర్ ఆర్థర్ కాటన్
3) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
4) యల్లాప్రగడ సుబ్బారావు
75. 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఇన్ ద ఈస్ట్' సంస్థను స్థాపించింది?
1) సర్వేపల్లి రాధాకృష్ణన్ 2) సి.డబ్ల్యు. లెడ్‌బీటర్
3) జిడ్డు కృష్ణమూర్తి 4) అనిబిసెంట్

## ఇండియన్ పాలిటీ

76. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని ఇతరుల జోక్యం లేకుండా సార్వత్రిక ఓటు హక్కు ద్వారా ఎన్నుకునే రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా రూపొందించాలని జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిపాదిస్తే, దాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సంఘం ఎప్పుడు ఆమోదించింది?
1) 1937 2) 1938 3) 1939 4) 1940**77.** ఏ సమావేశంలో రాజ్యాంగసభ సభ్యుల సంఖ్య 383 నుంచి 299కి తగ్గింది?
1) 1946 డిసెంబరు 13 2) 1947 జనవరి 10
3) 1947 సెప్టెంబరు 1 4) 1947 అక్టోబరు 1
78. భారత రాజ్యాన్ని 'ఉదార ప్రజాస్వామ్య రాజ్యం'గా అభివర్ణించింది?
1) ఆస్టిన్ 2) లీకాక్ 3) డిడి బసు 4) కె.సి. వేర్
79. కిందివాటిలో సరికాని జత.
1) అర్ధ సమాఖ్య - కె.సి. వేర్
2) సహకార సమాఖ్య - మోరిస్ జోన్స్
3) బలమైన సమాఖ్య - అలెగ్జాండర్
4) తీవ్రమైన సమాఖ్య - పాల్ ఆపిల్ బి
80. 'జోనల్ కౌన్సిళ్లు' రాజ్యాంగంలోని ఏ భాగంలో ఉన్నాయి?
1) 7 2) 8 3) 11 4) ఏ భాగంలోనూ లేవు
81. రాష్ట్రపతి సుప్రీం కోర్టును న్యాయసలహా అడిగే పద్ధతిని ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) యూఎస్ఏ 2) ఐర్లాండ్ 3) కెనడా 4) ఆస్ట్రేలియా
82. కింది రాష్ట్రాలు ఏర్పడిన సరైన క్రమాన్ని గుర్తించండి.
ఎ) మహారాష్ట్ర బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) అస్సాం
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) ఎ, డి, బి, సి 4) ఎ, బి, డి, సి

**83.** ఏ కమిషన్ సిఫారసు మేరకు పంజాబ్ రాష్ట్రాన్ని 'భాష' ఆధారంగా విభజించారు?
1) ఫజల్ అలీ కమిషన్ 2) ధార్ కమిషన్
3) జేవీపీ కమిటీ 4) జె.సి. షా కమిషన్

**84.** 'మౌలిక స్వరూపం' అనే సిద్ధాంతాన్ని ఆవిష్కరించింది?
1) సుప్రీంకోర్టు 2) పార్లమెంట్
3) రాష్ట్రపతి 4) రాజ్యాంగ సవరణ

**85.** 'చట్టంతో ఏర్పడిన ప్రక్రియ' అనే భావానికి పరిమితమైంది?
1) భారత న్యాయవ్యవస్థ 2) పార్లమెంట్
3) న్యాయ సమీక్షాధికారం 4) రాజ్యాంగ సవరణ

**86.** కార్యనిర్వాహక శాఖను న్యాయశాఖ నుంచి వేరుచేయడాన్ని రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొన్నారు?
1) ఆదేశికసూత్రాలు 2) ప్రవేశిక
3) ఏడో షెడ్యూలు 4) న్యాయశాఖ తీర్మానం

**87.** హక్కులను ప్రకటించి, కల్పించని రాజ్యం-
1) ఇండియా 2) ఇంగ్లండ్ 3) అమెరికా 4) రష్యా

**88.** భారత రాజ్యాంగంలో 81వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన క్లాజు?
1) 16-1 (ఎ) 2) 16-2 (బి)
3) 16-3 (బి) 4) 16-4 (బి)

**89.** ఒక కోర్టు కేసు విచారణను నిలుపు చేసి, ఆ కేసును మరో కోర్టుకు బదిలీ చేయడాన్ని ఏమంటారు?
1) మాండమస్ 2) సెర్షియోరరి
3) ప్రొహిబిషన్ 4) కోవారెంటో

**90.** భారత రాజ్యాంగంలో మూడో భాగంలోని ఏ నిబంధన కార్యనిర్వాహకవర్గాన్ని అదుపులో ఉంచుతుంది?
1) 18 2) 19 3) 20 4) 21

**91.** మండల్ జడ్జిమెంట్‌గా పేరు పొందిన వ్యాజ్యం?
1) సజ్జన్‌సింగ్ కేసు 2) కర్తార్‌సింగ్ కేసు
3) ఇంద్రాసహాని కేసు 4) గోలక్‌నాథ్ కేసు

**92.** రాజ్య లక్షణాలను వివరించేవి-
1) నిర్దేశిక నియమాలు 2) ప్రాథమిక హక్కులు
3) ప్రాథమిక విధులు 4) 1, 2

**93.** ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయ, పశుగణాభివృద్ధి అనేది ఎందులోని అంశం?
1) సామ్యవాద నియమాలు 2) ఉదారవాద నియమాలు
3) గాంధేయ నియమాలు 4) ప్రాథమిక విధులు

**94.** విద్యను ప్రాథమిక హక్కుగా ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?
1) స్వరణ్‌సింగ్ కమిటీ 2) రాజమన్నార్ కమిటీ
3) శాసనసభా సంఘం 4) ఆచారి రామ్మూర్తి కమిటీ

**95.** నూతన జెండాకోడ్ ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?
1) 26 జనవరి 2000 2) 26 జనవరి 2001
3) 26 జనవరి 2002 4) 26 జనవరి 2003

**96.** 'ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం' అనే భావనను ఏ దేశం నుంచి గ్రహించారు?
1) కెనడా 2) ఆస్ట్రేలియా 3) యూఎస్ఏ 4) జర్మనీ

**97.** అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్‌లను రద్దు చేయాలని సూచించిన కమిటీ?
1) రాజమన్నార్ కమిటీ 2) స్వరణ్‌సింగ్ కమిటీ
3) సర్కారియా కమిషన్ 4) సెతల్వాడ్ కమిటీ

**98.** కేంద్రం విధిస్తే, రాష్ట్రాలు వసూలు చేసుకుని అనుభవించగలిగే పన్ను కానిది-
1) స్టాంపు సుంకాలు
2) మెడికల్ వస్తువులపై ఎక్సైజ్ పన్ను
3) టాయిలెట్‌పై ఎక్సైజ్ పన్ను 4) ఎస్టేట్ డ్యూటీ

**99.** కిందివాటిలో రాజ్యాంగ ప్రతిపత్తి లేకుండా పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడింది-
1) అంతర్రాష్ట్ర మండలి 2) జోనల్ కౌన్సిళ్లు
3) ప్రభుత్వ ఖాతాల సంఘం 4) ఆర్థిక సంఘం

**100.** కేంద్రం విదేశాల నుంచి నిధులు సమకూర్చుకోవచ్చని తెలియజేసే నిబంధన-
1) 292 2) 282 3) 272 4) 262

**101.** సర్కారియా కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1977 2) 1980 3) 1983 4) 1987

**102.** ఒక అంశం ఉమ్మడి జాబితాలోకి వస్తుందా లేదా అని నిర్ణయించేది-
1) రాష్ట్రపతి 2) న్యాయస్థానాలు
3) పార్లమెంట్ 4) ప్రధానమంత్రి

**103.** అన్ని జోనల్ కౌన్సిళ్లకు సమిష్టి అధ్యక్షుడిగా వ్యవహరించేది?
1) స్పీకర్ 2) ప్రధానమంత్రి
3) రాష్ట్రపతి 4) హోం మంత్రి

**104.** జోనల్ కౌన్సిల్ లేని కేంద్ర పాలిత ప్రాంతం-
1) అండమాన్ నికోబార్ దీవులు 2) చండీగఢ్
3) ఢిల్లీ 4) పుదుచ్చేరి

**105.** తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసిన మొదటి ఉపరాష్ట్రపతి?

1) సర్వేపల్లి రాధాకృష్ణన్

2) జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా

3) వి.వి. గిరి 4) బి.డి. జట్టి

**106.** భారత రాష్ట్రపతికి లేని వీటో -

1) పాకెట్ వీటో 2) సస్పెన్సివ్ వీటో

3) అబ్సల్యూట్ వీటో 4) క్వాలిఫైడ్ వీటో

**107.** మంత్రుల జీతభత్యాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?

1) ప్రధానమంత్రి 2) స్పీకర్

3) రాష్ట్రపతి 4) పార్లమెంట్

**108.** పార్లమెంట్‌ను సమావేశ పరిచే హక్కును భారత రాజ్యాంగం ఎవరికి ఇచ్చింది?

1) ప్రధానమంత్రి 2) పార్లమెంట్

3) రాష్ట్రపతి 4) స్పీకర్

**109.** హైకోర్టు అనుమతి నిరాకరిస్తే, సుప్రీంకోర్టు తనంతట తానే స్వీకరించి విచారణ చేపట్టడం అనేది-

1) అధికార పృథక్కరణ 2) రెట్రిబ్యూషన్

3) స్పెషల్ లీవ్ పిటిషన్ 4) ఇంట్రావైర్స్

**110.** కమ్యుటేషన్ అంటే ఏమిటి?

1) ఒక శిక్ష తీవ్రతను పెంచడం

2) ఒక శిక్షను మరోశిక్షగా మార్చడం

3) ఒక శిక్ష తీవ్రతను తగ్గించడం

4) శిక్ష అమలు వాయిదా వేయడం

**111.** అర్థ మున్సిపాలిటీ ప్రాంతం -

1) నగర పంచాయతీ 2) నోటిఫైడ్ ఏరియా

3) టౌన్ ఏరియా 4) టౌన్‌షిప్

**112.** బల్వంతరాయ్ మెహతా కమిటీ పంచాయతీ సంస్థల్లో దేనికి ప్రాధాన్యం ఇచ్చింది?

1) పంచాయతీ సమితి 2) జిల్లా పంచాయత్

3) గ్రామ పంచాయతీ 4) మండల పరిషత్

**113.** కండోమినియం అంటే?

1) రెండు వర్గాల మధ్య ఒప్పందం

2) రెండు రకాల శిక్షలు

3) ద్వంద్వ పాలన

4) ద్వంద్వ చట్టాలు

**114.** పంచాయతీ సాధరణంగా ఎన్ని రోజులకోసారి సమావేశమవ్వాలి?

1) 20 2) 15 3) 30 4) 10

**115.** సాధారణంగా గ్రామ సభలో సభ్యులు?

1) గ్రామంలోని వోటర్లు అందరూ

2) వార్డు మెంబర్లు

3) ఎంపికైన వారు

4) గ్రామ మొత్తం జనాభా

**116.** ఎంత జనాభా ఉన్న ప్రాంతంలో మెట్రో పాలిటన్ ప్లానింగ్ కమిటీని ఏర్పాటు చేస్తారు?

1) 10 లక్షలు 2) 20 లక్షలు 3) 5 లక్షలు 4) లక్ష

**117.** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికల వివాదాలను పరిష్కరించేది?

1) జిల్లా కోర్టులు 2) రాష్ట్ర ఎన్నికల అధికారి

3) పంచాయతీ సమితి 4) మున్సిఫ్ కోర్టులు

**118.** ఇంజక్షన్ అనేది -

1) అధికార భాష్యం

2) అధికార అంతర్గతం

3) పనికి సంబంధించిన ఉత్తర్వు

4) శిక్షను నిలిపివేయమనే తీర్పు

**119.** మేయర్ - ఇన్ - కౌన్సిల్ విధానం ఏ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలవుతోంది?

1) కోల్‌కత 2) న్యూఢిల్లీ 3) హైదరాబాద్ 4) ముంబయి

**120.** సామాజిక అభివృద్ధి పథకంలో ప్రాథమిక యూనిట్

1) గ్రామం 2) జిల్లా 3) తాలుకా 4) బ్లాకు

**121.** ప్రత్యేకమైన పంచాయతీరాజ్ ఉన్న రాష్ట్రం?

1) గుజరాత్ 2) ఆంధ్రప్రదేశ్

3) రాజస్థాన్ 4) కేరళ

**122.** సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డులో సభ్యుల సంఖ్య?

1) 40 2) 45 3) 50 4) 55

**123.** ఆధిక్యులం (Dominant Caste) అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?

1) రామస్వామి నాయకర్ 2) కె. వెంకటస్వామి

3) సి.ఎన్. ముదలియార్ 4) ఎం.ఎన్. శ్రీనివాస్

**124.** TADA చట్టాన్ని ఎప్పుడు రద్దు చేశారు?

1) 1985 2) 1990 3) 1995 4) 2000

**125.** ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిసి గరిష్ఠంగా ఎంత మంది సభ్యులు ఉండవచ్చు?
1) 30 2) 21 3) 22 4) 19

**126.** గ్రామ పంచాయతీలో స్థాయీ సంఘాలు ఎన్ని ఉంటాయి?
1) స్థాయీ సంఘాలు ఉండవు
2) జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారు
3) సర్పంచ్ నిర్ణయిస్తారు 4) 21 లోపు

**127.** రాజ్యాంగంలోని ఏ భాగంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి పేర్కొన్నారు?
1) 3 2) 21 3) 9 4) 8

**128.** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్ని రకాల పట్టణ స్థానిక ప్రభుత్వాలు పని చేస్తున్నాయి?
1) 8 2) 9 3) 10 4) 11

**129.** ఆర్థిక, సామాజిక ప్రణాళికలు ఏ జాబితా కిందికి వస్తాయి?
1) రాష్ట్ర జాబితా 2) కేంద్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట జాబితా

**130.** మన దేశంలో మొదటి చీఫ్ సెక్రటరీ జి. హెచ్. బర్లోను నియమించింది?
1) వారన్ హేస్టింగ్స్ 2) కారన్ వాలిస్
3) బెంటింక్ 4) డల్హౌసి

**131.** మనదేశంలో గిరిజనులు ఏ షెడ్యూల్ కిందకు వస్తారు?
1) 3 2) 5 3) 7 4) 9

**132.** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్ ఎప్పుడు ఏర్పడింది?
1) 2000 2) 2001 3) 2002 4) 2003

**133.** సివిల్ సర్వీసు ఉద్యోగుల్లో అవినీతిని, అలసత్వాన్ని తొలగించడానికి ఏర్పడిన కమిటీ
1) అలఘ్ కమిటీ 2) సతీష్ చంద్ర కమిటీ
3) హోతా కమిటీ 4) కొఠారి కమిటీ

**134.** 'ఇనిషియేటివ్' అంటే
1) ప్రజాభిప్రాయ నివేదన 2) ప్రజాభిప్రాయ సేకరణ
3) ప్రజాభిప్రాయ సర్వే 4) ప్రజానిర్ణయ పద్ధతి

**135.** న్యాయస్థానాలకు కొన్ని అధికారాలు లేవని సూచించడానికి వాడేది -
1) ఇంట్రావైర్స్ 2) అల్ట్రావైర్స్
3) ఇంజక్షన్ 4) ఎక్సెప్షనల్ గ్రాంట్

**136.** రీ అప్రాప్రియేషన్-
1) ధనాన్ని ప్రణాళిక ద్వారా ఖర్చు పెట్టడం
2) ధనాన్ని ఒకే ఖాతాలో ఉంచడం 3) ఖర్చుల పట్టీ
4) ధనాన్ని ఒక ఖాతా నుంచి మరో ఖాతాకు మార్చడం

**137.** జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయాలని కోరుతున్న పార్టీ
1) భాజపా 2) ఆర్జేడీ 3) తెదేపా 4) డీఎంకే

**138.** కేంద్ర మంత్రిమండలి లిఖిత పూర్వక సలహా లేకుండా అత్యవసర పరిస్థితిని విధించకూడదని తెలిపే నిబంధన-
1) 352(4) 2) 352(3) 3) 352(2) 4) 352(1)

**139.** పాలనా ట్రైబ్యునల్స్‌ను ఏర్పాటుచేసిన రాజ్యాంగ సవరణ-
1) 32 2) 42 3) 52 4) 62

**140.** జెరంటోక్రసీ అంటే
1) గిరిజన తెగల్లో కనిపించే విధానం
2) తెగలోని వృద్ధులతో పరిపాలన నిర్వహణ
3) తెగలోని యువకులతో పరిపాలన నిర్వహణ
4) 1, 2

**141.** సూజరెన్టి అంటే ఏమిటి?
1) అధిసత్తాకం 2) అనుపస్థితి
3) ఆజ్ఞాపత్రం 4) జాతిరాజ్యం

**142.** జిల్లా పరిషత్‌లో సభ్యుడిగా ఉండి, ఓటింగ్ అధికారం లేనివారు?
1) సర్పంచ్ 2) జిల్లా పరిషత్ అధ్యక్షుడు
3) కలెక్టర్ 4) ఎవరూకాదు

**143.** అత్యధిక కాలం అధికారంలో ఉన్న లోక్‌సభ?
1) 5 2) 6 3) 7 4) 8

**144.** మాండేటరీ స్టేట్ అంటే
1) అధికారవాద రాజ్యం 2) అనిర్దిష్ట రాజ్యం
3) అధిదేశ రాజ్యం 4) అనుపస్థితి రాజ్యం

**145.** డెమగాగి అంటే ఏమిటి?
1) రాజకీయ శత్రు నిర్మూలన 2) రాజకీయ పార్టీల రద్దు
3) రాజకీయ అధికారం 4) రాజకీయ ప్రేలాపనలు

**146.** జాతీయ న్యాయ మండలి ఛైర్మన్ ఎవరు?
1) కేంద్ర న్యాయశాఖ మంత్రి
2) అటార్నీ జనరల్
3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) అడ్వకేట్ జనరల్

**147.** కేంద్ర - రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచడానికి సూచనలు ఇచ్చిన మొదటి సంఘం?

1) సర్కారియా కమిషన్
2) పరిపాలనా సంస్కరణల సంఘం
3) బల్వంత రాయ్ మెహతా కమిటి
4) రాజమన్నార్ కమిటి

**148.** రాజ్యాంగంలో ఏ అధికరణం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు గ్రాంట్లు జారీ చేస్తుంది?

1) 255 2) 265 3) 275 4) 285

**149.** 'కోప్ డి ఇటాట్' అంటే ఏమిటి?

1) ప్రభుత్వాన్ని బలవంతమైందిగా చేయడం
2) అకస్మాత్తుగా ప్రభుత్వాన్ని మార్చడం
3) ప్రభుత్వాన్ని రద్దు చేయడం
4) ఏదీకాదు

**150.** ఎరాడె ట్రిబ్యునల్ దేనికి సంబంధించింది?

1) గంగానది 2) సట్లెజ్ యమునా లింక్ కెనాల్
3) యమునా నది 4) కృష్ణానది

## సమాధానాలు

**1-3; 2-2; 3-1; 4-3; 5-4; 6-2; 7-4; 8-1; 9-3; 10-2; 11-4; 12-1; 13-4; 14-3; 15-4; 16-1; 17-3; 18-4; 19-2; 20-4; 21-1; 22-3; 23-2; 24-4; 25-3; 26-2; 27-1; 28-2; 29-4; 30-3; 31-2; 32-3; 33-4; 34-1; 35-4; 36-3; 37-1; 38-3; 39-2; 40-4; 41-2; 42-4; 43-3; 44-1; 45-3; 46-1; 47-1; 48-4; 49-3; 50-1; 51-3; 52-2; 53-3; 54-3; 55-3; 56-2; 57-4; 58-1; 59-3; 60-2; 61-2; 62-1; 63-4; 64-3; 65-2; 66-3; 67-4; 68-3; 69-1; 70-3; 71-4; 72-2; 73-1; 74-3; 75-3; 76–3; 77–4; 78–1; 79–3; 80–4; 81–3; 82–2; 83–4; 84–1; 85–3; 86–1; 87–3; 88–4; 89–2; 90–4; 91–3; 92–1; 93-3; 94–1; 95–4; 96–2; 9 100–1; 101–3; 102–2; 103–4; 104–1; 105–3; 106–4; 107–4; 108–3; 109–3; 110–2; 111–3; 112–1; 113–3; 114–2; 115–1; 116–1; 117–4; 118–3; 119–1; 120–4; 121–3; 122–2; 123–4; 124–3; 125–2; 126–1; 127–3; 128-1; 129–3; 130–2; 131–2; 132–4; 133–3; 134–1; 135–2; 136–2; 137–1; 1 140–4; 141–1; 142–3; 143–1; 144–3; 145–4; 146–3; 147–2; 148-3; 149–2; 150–2.**

www.eenadupratibha.net